నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

జనగామ, ఆగస్టు 18, నమస్తేతెలంగాణ: జిల్లాలోని కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలందరూ గమనించి, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చిల్పూరు, ఆగస్టు 15 : చిన్నపెండ్యాల శివారులోని ఆక్కేరు వాగు నుంచి గ్రామానికి చెందిన చేరిపురి సురేశ్ అక్రమంగా ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా చిల్పూరు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ ఆదివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్సై నవీన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఇండస్ట్రీస్ యజమానులు

చిల్పూరు ఎస్సైని కలిసిన ఇండస్ట్రీ యాజమాన్యం

చిల్పూరు, ఆగస్టు 18 : మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్‌ను ఆదివారం మీనాక్షి, ఎడ్డవెమీనాక్షి ఇండస్ట్రీస్ యాజమాన్యం ఎడ్డవెల్లి మాధవరెడ్డి, మానవాత్ వీరస్వామి, దొడ్డ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు యూత్ నాయకులు సహకరించాలి కోరారు.

రైతు రుణమాఫీ విఫలంపై 21న ధర్నా

జఫర్‌గఢ్, ఆగస్టు 18 : రైతు రుణమాఫీ విఫలంపై ఈ నెల 21న మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి జువారి రమేశ్ తెలిపారు. జఫర్‌గఢ్‌లో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సాకి సాంబయ్య, కడారి సమ్మయ్య, ఎల్లయ్య, హరిలాల్, రాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318996

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565



స్టేషన్‌ఘన్‌పూర్ : తానేదార్‌పల్లిలో..

నర్మెట : పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లింగాలఘణపురం : విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి : మండల కేంద్రంలో..

సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఊరూరా ఘనంగా పాపన్న జయంతి ఉత్సవాలు

జనగామ, ఆగస్టు 18(నమస్తే తెలంగాణ) : సామాన్య కుటుంబంలో జన్మించిన బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. జనగామ జిల్లా ఖిలాషాపూర్‌లో జన్మించి, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా చూసి, వాటిని ఎదుర్కొన్న మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ 17వ శతాబ్దానికి చెందిన పాపన్న స్వేచ్ఛ, సమానత్వం వంటి ఉన్నత ఆశయాలను కలిగి ఉండడం గర్వించదగిన విషయమన్నారు. ఆయన జీవన ప్రయాణం పూర్తిగా వైవిధ్య భరితమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి రవీందర్, రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తానేదార్‌పల్లిలో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని తానేదార్‌పల్లిలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్య, మాచర్ల కుమారస్వామి, మాచర్ల మొగిలి, మాచర్ల ఎల్లగౌడ్, మాచర్ల యాదగిరి, మాచర్ల ఉప్పలయ్య, ఆకుల కృష్ణంరాజు, సుదర్శన్, చంద్రమౌళి, బత్తిని వెంకటయ్య, ఆకుల శ్రీను, నామాల రవి, ఆకుల రమేశ్, ఆకుల నవీన్ పాల్గొన్నారు.

జనగామలో..

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి, ఎల్లంల గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, పెంబర్తి మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, బైరి బాలరాజు, దేవరబోయిన శ్రీనివాస్, గొలుసుల ఎల్లయ్య, దుర్గా చలం, నీర్మాల రత్నం, రవి, సంకటి రమేశ్, యాదగిరి, అంబాల శంకర్, సంపత్, బుడిగే శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలో గౌడ సంఘాలతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘాల ఐక్య వేదిక మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, రాపాక సత్యనారాయణ, మూల వెంకటేశ్వర్లు, గిరగాని కుమారస్వామి, గుమ్మడిరాజుల సాంబయ్య, కారుపోతుల వేణు, పులి గణేశ్, గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, పోశాల వెంకన్న, నలమాస రమేశ్, గూడ దామోదర్, మేరుగు మధుసూధన్, బాలగాని రమేశ్, కమ్మగాని వెంకన్న పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గోపగోని యాదగిరిగౌడ్, గోపగోని శ్రీధర్‌గౌడ్, రాకేశ్‌గౌడ్, సుదర్శన్, ముకుందం, శ్రీనివాస్, స్వామి, నరేష్, సతీశ్, రవి, నవీన్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం : మండల కేంద్రంతో పాటు నవాబుపేటలో జరిగిన కార్యక్రమాల్లో గౌడ ఐక్య సాధన సమితి జిల్లా అధ్యక్షుడు బూడిద నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బూడిద రాజు, ఐక్య సాధన సమితి జిల్లా నాయకులు నాగపురి రాముగౌడ్, పులి రాము గౌడ్, బూడిద రమేశ్ గౌడ్, బాలు గౌడ్, కోతి నరేందర్, గైని సంపత్ గౌడ్, కోతి రవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూసరి గణపతిగౌడ్, మాజీ ఎంపీపీ బోయిని రాజుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తీగల సిద్ధు గౌడ్, డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, ఎడ్ల రాజు, గుర్రం యాదగిరి, జంపయ్య గౌడ్, తిరుపతి గౌడ్, మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, కోళ్ల రవి గౌడ్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, నూనెముంతల యాకస్వామి గౌడ్, బండి కుమార్ గౌడ్, రంగు ఉప్పలయ్య గౌడ్, రంగు రాజు గౌడ్, కావటి ముత్యాలు, మినుముల వెంకట్‌రెడ్డి, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, కోళ్ల సురేశ్ గౌడ్, దుబ్బాక సతీశ్ గౌడ్, ముప్పిడి సాంబ ముదిరాజ్, ఉమ్మగోని మురళి గౌడ్, సందీప్ రెడ్డి, రంగు ఉదయ్ గౌడ్, చీమలాటి మధు, కొమురం మల్లయ్య గౌడ్, చెరుకు నర్సింహగౌడ్, దుబ్బాక సాయి గౌడ్, హరీశ్ పాల్గొన్నారు.

సీతారాంపురంలో..

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురంలో సర్వాయిపాపన్న విగ్రహాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందరరాంరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహదాత బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్లా సుందరరాంరెడ్డి, ఏల సుందర్, కందుకూరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి- మల్లేశ్ దంపతులను సన్మానించారు. నాయకులు బస్వ రమేశ్, బస్వ వెంకన్న, సోమయ్య, సత్తయ్య, మహేందర్, మల్లేశ్, బస్వ కొండయ్య, మల్లయ్య, రామనర్సయ్య, నర్సయ్య, తొలుపునూరి నర్సయ్య, పెద్ది యాకయ్య, పగిడిపల్లి సతీశ్, మాటూరి సత్తయ్య, బత్తు సత్తయ్య, యాకన్న పాల్గొన్నారు.

బచ్చన్నపేట మండలంలో..

బచ్చన్నపేట : బచ్చన్నపేటలో గౌడ సంఘం, సాల్వాపూర్‌లో యూత్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మెన రాజయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, వేముల వెంకట్‌గౌడ్, పంజాల శ్రీధర్, రాజగౌడ్, కనుకయ్య, సందీప్, పరుశరాములు, వెంకటేశ్, దివాకర్, మోహన్, భిక్షపతి, విజయ్, బండ కింది శింగరయ్య, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని ఉప్పుగల్లు, కూనూరు, జఫర్‌గఢ్ తదితర గ్రామాల్లో పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోరుకొప్పుల రాజు, పులి ధనుంజయ్, నగేశ్, నర్సింగం, కొమురెల్లి, సదయ్య, సురేశ్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోదేశగాని శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎస్సై కత్తి రమేశ్ గౌడ్‌ను సన్మానించారు. టీఎస్ఈజీసి సభ్యుడు అందె యాకయ్య, సురేశ్‌నాయక్, కుందూరు అమరేందర్‌రెడ్డి, షేక్ అబ్దుల్లా, నజీర్, సుంకరనేని కోటేశ్వర్‌రావు, మసురం రవీందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటనారాయణ పాల్గొన్నారు.

చిన్నెపెండ్యాలలో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమ-సమ్మయ్య, తాళ్లపల్లి క్రాంతి కుమార్, పూజారి రాజమోహన్, గట్టు రవి, తాళ్లపల్లి ఉప్పలయ్య, తాళ్లపల్లి జగన్నాథం, తాళ్లపల్లి బంగ్లా సమ్మయ్య, తాళ్లపల్లి బొందయ్య, సమ్మయ్య, మాచర్ల రమేశ్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బత్తిని రాజు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నగోని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, జొన్నగోని సుదర్శన్ గౌడ్, గోపా మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గోపా డైరెక్టర్ వంగ రామరాజు, జొన్నగోని కిష్టయ్య గౌడ్, కోయ్యడ శ్రీనివాస్, తాళ్లపల్లి రాములు, నాగపురి సదానందం గౌడ్, వీనేశ్ గౌడ్, జాగిరి మల్లయ్య గౌడ్, తాళ్లపల్లి అశోక్, ఉమేశ్, విజయ్ పాల్గొన్నారు.

జనగామ : పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్

పాలకుర్తి రూరల్ : చౌరస్తాలో పాపన్న కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

దేవరుప్పుల : సీతారాంపురంలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడకండ్ల : నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

బచ్చన్నపేట : పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

జఫర్‌గఢ్ : ఉప్పుగల్లులో పాపన్న చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



జనగామ రూరల్ : పెంబర్తిలో జయంతి వేడుకలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

చిల్పూరు : చిన్నపెండ్యాలలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

కరెంట్ షాక్‌కు ఐదు మూగజీవాలు బలి

మూడు బర్రెలతోపాటు దుడ్డె, కుక్క మృతి

నర్మెట, ఆగస్టు 18 : విద్యుదాఘాతంతో మూడు బర్రెలు, ఒక దుడ్డె, ఒక కుక్క మృతిచెందిన సంఘటన మండలంలోని వెల్దండ రిజర్వాయర్ వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన వంగ భూపాల్‌రెడ్డి పశువులను రోజు మాదిరిగా ఉదయం పూట పాలేరు రఘు రిజర్వాయర్ వద్దకు మేపేందుకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో అప్పటికే శనివారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ తీగలపై చెట్టు కూలడంతో రెండు వైరు తెగిపడి ఉంది. మొదట ఒక బర్రె, దుడ్డెకు కరెంటు షాక్ కొట్టగా చూసిన స్థానిక రైతులు వెంటనే సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. సిబ్బంది సకాలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడంతో మరో రెండు బర్రెలు, ఒక పెంపుడు కుక్క వైరును తాకి షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాయి. వెంటనే చుట్టు పక్కల రైతులు మిగతా పశువులను అటుగా వెళ్లకుండా నిలిపివేసి లైన్‌మన్ రాజేందర్‌కు సమాచారం ఇవ్వగా వెంటనే విద్యుత్‌ను నిలిపివేయించారు. కాగా, పశువుల మృతితో బాధితుడికి సుమారు రూ.3.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బోరున విలపించాడు. సబ్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి ఉంటే రెండు బర్రెలు, కుక్క బతికేవని స్థానికులు తెలిపారు. సబ్‌స్టేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని కోరారు.

కరెంటు షాక్‌తో మృతిచెందిన బర్రెలు, దుడ్డె, కుక్క

సామాజిక పరివర్తనలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

జనగామ, ఆగస్టు 18, నమస్తే తెలంగాణ : సామాజిక పరివర్తనలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని ఓయూ ప్రొఫెసర్ సీ కాశీం అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో ఆదివారం విద్యా సదస్సు, అభినందన సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బీ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో వక్తలుగా ప్రొఫెసర్ కాశీం, ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ నర్సింహారెడ్డి పాల్గొని ప్రసంగించారు. అంతరాలు లేని, ఆదర్శ సమాజం రూపు దిద్దడంలో విద్యా విధానం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం ఉద్యోగోన్నతి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు కేసునంద, కొమురెల్లి, అంకుషావలీ, వజ్రయ్య, శ్రీహరి, వెంకన్న, శ్రీరామ్, రాజారెడ్డి, రాజయ్య, లక్ష్మణ్, వరప్రసాద్, ప్రభాకర్, శ్రీనివాస్, రవిశంకర్, శివ, గణేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు పోలింగ్

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్/చిల్పూరు, ఆగస్టు 18 : పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడి బరిలో సిద్దిపేటకు చెందిన బూర్ల మల్లేశం, హైదరాబాద్‌కు చెందిన వీ రాజ్‌కుమార్ బరిలో ఉండగా పద్మశాలీలు ఎన్నికలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు చిలువేరు సదానందం తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో 310 ఓట్లకు గాను 230 ఓట్లు నమోదైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా గుండు రమేశ్, గుండు వినోద్, పడాల సత్తయ్య వ్యవహరించారని తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, సాంబారి సత్యనారాయణ, వేళ్ల సురేందర్, పసునూరి గణేశ్, గడ్డం కృష్ణమూర్తి, సిద్దుల సుదర్శన్, నవీన్, మామిడాల వెంకటేశ్వర్లు, వెట్ల రాములు, చిలువేరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే, పాలకుర్తిలోని సిద్ధార్థ విద్యాలయంలో జరిగిన ఎన్నికలో పాలకుర్తి, కొడకండ్ల మండల పద్మశాలీలు పాల్గొన్నారు. మొత్తం 607 ఓట్లు ఉండగా 367 పోలైనట్లు ఎన్నికల అధికారులు చిదిరాల శ్రీనివాస్, దేవగిరి సూర్య ప్రకాశ్ తెలిపారు. వారి వెంట మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య, దేవసాని కృపాకర్, కూరసాటి సుదర్శన్, శ్రీరాం సుధాకర్, ఎన్నికల సమన్వయ కర్తలు మేడారపు వెంకటేశ్వర్లు, పోగు ఆంజనేయులు ఉన్నారు. అలాగే, చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 303 ఓట్లకు గాను 223 పోలైనట్లు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జేల దామోదర్ తెలిపారు. ఎన్నిక అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆమంచ జ్ఞానేశ్వర్, బొల్లు వెంకటాదస్, పేరాల కుమార్, మంద నాగరాజు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశాలీలు

నారబోయిన గూడెంలో బాధిత కటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

పాలకుర్తి రూరల్, ఆగస్టు 18 : మండలంలోని నారబోయినగూడెం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దోపతి రాంరెడ్డి సతీమణి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సరోజన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మేడిద రజితా సమ్మిరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంకు వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, ఒంటేల మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



బాధితులకు ఆర్థికసాయం అందిస్తున్న గుడి వంశీధర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి పరామర్శ

లింగాలఘణపురం, ఆగస్టు 18 : మండలంలోని గుమ్మడివెల్లిలో గోసంగి శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కొల్లూరి శివకుమార్, ఐలయ్య, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, నీలం మోహన్, గుర్రం బాలరాజు, ముసిగంపల అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, గోసంగి కిష్టయ్య, బింగి జనార్దన్, గవ్వల రాంనర్సయ్య, రమేశ్, సామేల్, యాదగిరి, జగన్, మేడ ప్రశాంత్ ఉన్నారు.

ఘనంగా బోనాల పండుగ

జఫర్‌గఢ్/చిల్పూరు, ఆగస్టు 18 : తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన బోనాల పండుగను ఆదివారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జఫర్‌గఢ్ మండలంలోని సాగరం గ్రామంతోపాటు చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల, చిల్పూరు, కృష్ణాజిగూడెం గ్రామాల్లో బోనాల పండుగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాగరం గ్రామంలో రైతులు ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించి, పసుపు, కుంకుమలతో ముస్తాబు చేసి డప్పు చప్పుళ్లు, డీజే పాటలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా శివ సత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో గ్రామాల్లో సందడి నెలకొంది.

జఫర్‌గఢ్ : సాగరంలో ఎడ్ల బండ్లతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

చిల్పూరు : చిన్నపెండ్యాలలో బోనాలతో భక్తులు

స్వామి వారిని దర్శించుకుంటున్న గుండు గణేశ్, కుటుంబ సభ్యులు

చిల్పూరు ఆలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పీఏ పూజలు

చిల్పూరు, ఆగస్టు 18: మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పీఏ గుండు గణేశ్ తన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ మాజీ డైరెక్టర్ శంకరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, అర్చకులు బ్రహ్మణపల్లి రవీందర్ శర్మ, సావిత్రీ శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది వీరన్న, విశాల్, మహేశ్, మల్లికార్జున్, శేఖర్‌తదితరులు పాల్గొన్నారు.